ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

'ఉపాధి' బిల్లుల చెల్లింపులో జాప్యం

మౌలిక వసతుల కల్పనలోనూ నిర్లక్ష్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

ఉపాధి పనుల్లో కూలీలు రెక్కలుముక్కలు చేసుకుని పనులు చేస్తున్నా కూలి చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ తెలియజేశారు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని యర్రంపల్లి, గరుడాపురం, శెట్టూరు మండలం యాటకల్లు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సిపిఎం బృందం బుధవారం పరిశీలించింది. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూలి చెల్లింపులో జాప్యం జరుగుతోందని, పనులు చేస్తున్న చోటా ఎలాంటి మౌలిక సదుపాయాలూ లేవని కూలీలు వాపోయారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ యాటకల్లు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు 10, గరుడాపురంలో 6 వారాలుగా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. పనులు చేసేందుకు ఉపయోగించే గణపాలు పదను పెట్టడానికి రూ.60 నుంచి 100 రూపాయలను కూలీలు సొంత ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. పది వారాలుగా బిల్లులను చెల్లించకపోతే కూలీల కుటుంబ జీవనం ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు. ఓ వైపు బిల్లులు పడక ఇబ్బందులు పడుతున్న కూలీలను పని దినాలు పూర్తయ్యాయన్న సాకుతో పనులు నిలిపేస్తుండడం మరింత ఇబ్బందులకు గురి చేస్తోందని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఉపాధి కూలీల సమస్యలపై స్పందించాలన్నారు. పెండింగ్ బిల్లులు అన్నింటినీ వెంటనే చెల్లించాలన్నారు. పనులు చేస్తున్న చోట మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పని దినాలు పెంచి కూలీలకు ఉపాధి చూపాలని కోరారు. రోజు కూలి రూ.600 ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఎర్పాటు చేయాలన్నారు. ఎండను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్, నాయకులు రంగనాథ్, రఘు, వంశీ, సోము, మూర్తి, శివ పాల్గొన్నారు.

సమిష్టి కృషితో నేరాల నియంత్రణ

ఎస్పీ పి.జగదీష్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

పోలీసు సిబ్బంది, ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టి కృషితో నేరాలతో పాటు రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్, మహిళలపై దాడులు తదితర వాటిని పూర్తిగా నియంత్రించ వచ్చని ఎస్పీ పి.జగదీష్ తెలియజేశారు. జిల్లాలోని ఎన్జీవోలు, స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులతో బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు సేఫ్టీ, డ్రగ్స్ అనర్థాలు, నేరాల నియంత్రణ తదితర నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించాలన్నారు. సైబర్ నేరాల బారిన ప్రజలు పడకుండా చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు తెలపాలన్నారు. గంతాయి నిర్మూలనకు జిల్లాలో ఈగల్ యాప్ ఆవిష్కరించి, అన్ని జిల్లాల్లో ఈగల్ టీమ్స్ ఉన్నాయన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు ఉంటే ఈగల్ బందం, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, పోక్సో, మహిళా సంరక్షణ చట్టాలపై జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సైబర్ సురక్షలో భాగంగా ప్రజల్లో అవగాహన తేవడానికి తయారు చేసిన పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సిఐ షేక్ జాకీర్, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనం.. అన్నదాతకు కష్టం..!

నష్టం భరించలేక రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-అనంతపురం

కల్తీ విత్తనం రైతుకు నష్టాన్ని మిగిల్చింది. కళింగర విత్తనం కొనుగోలు చేసి పంట సాగు చేస్తే దిగుబడి రాలేదు. తనకు జరిగిన నష్టం గురించి ఎవరికి చెప్పుకున్నా స్పందన లేకపోవడంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి రైతు పాల్పడిన ఘటన బుధవారం నాడు అనంతపురం నగరంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన రైతు మురళీ గతేడాది నవంబరు 27వ తేదీన అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలోని శ్రావణి ఎంటర్‌ప్రైజెస్ దుకాణంలో కిలో రూ.50 వేల చొప్పున కళింగర విత్తనాన్ని ఒకటిన్నర కిలో కొనుగోలు చేశాడు. రూ.75 వేలు పెట్టి విత్తనం కొని నాలుగున్నర ఎకరాల్లో పంటను సాగు చేశాడు. ఈ పంట ఏ మాత్రం దిగుబడి రాలేదు. కల్తి విత్తనంతో నష్టపోయానని గ్రహించి సమస్యను విత్తనం కొనుగోలు చేసిన శ్రావణి ఎంటర్ ప్రైజెస్ అధినేత మధుసూదన్ గుప్తా దృష్టికి తీసుకెళ్లాడు. అయితే ఆయన నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో అనంతపురం నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్, బత్తలపల్లి పోలీసు స్టేషన్‌లో బాధిత రైతు మురళీ ఫిర్యాదు చేశాడు. తనకు నాణ్యతలేని విత్తనం అంటగట్టడంతో నష్టపోయాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. మరోమారు మధుసూదన్ గుప్తా వద్దకే బుధవారం నాడు రైతు వచ్చాడు. తనగోడు వెళ్లబోసుకోబోతే... 'నీవు ఎవరి వద్ద ఫిర్యాదు చేసినా..ఏమీ చేసుకోలేవంటూ.. అవమానపరిచే విధంగా మాట్లాడంతో మనస్థాపం చెంది రోగోర్ పురుగుల మందును సేవించి ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించాడు. తోటి రైతులు గుర్తించి ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం కొంత నిలకడగానున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ విషయం తెలియగానే మండల వ్యవసాయాధికారి శశికళ ఆసుపత్రికి చేరుకుని వివరాలను సేకరించారు.

ఆత్మహత్యకు యత్నించిన రైతు వివరాలు తెలుసుకుంటున్న వ్యవసాయ అధికారులు

వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

కల్తీ విత్తనం అమ్మి రైతులను మోసం చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం ఆత్మహత్యకు యత్నించిన రైతుకు నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. నకిలీ విత్తన సమస్య తరచూ జిల్లాలో వెలుగు చూస్తూనే ఉన్నాయి. వాటిపై వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

చంద్రశేఖర్‌రెడ్డి,
ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

17న పంచాయతీ కార్మికుల 'చలో విజయవాడ'

నార్పల : పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 17వ తేదీ చేపట్టనున్న చలో విజయ వాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నాయకుడు బాలాజీనాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'చలో విజయవాడ' కరపత్రాలు విడుదల చేశారు. బాలాజీనాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం, గుర్తింపు కార్డు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, తదితర సమస్యలపై విజయవాడలో మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకుడు తపాలా శ్రీనివాసులు, రాజారెడ్డి, తపాల శివశంకర్, కడపల నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, లక్ష్మీనరసమ్మ, కుళ్లాయప్ప, పెద్దిరాజు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నెలాఖరులోపు లక్ష్యాన్ని చేరుకోవాలి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వ్యవసాయ అనుబంధ శాఖల పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను నెలాఖరునాటికి పూర్తి చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని జిల్లా హార్టికల్చర్ కార్యాలయంలో ప్రాథమిక రంగంలోని వ్యవసాయ అనుబంధ శాఖలైన పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, ఉద్యానవనం, ఏపీఎంఐపీ, సిరికల్చర్, మార్కెటింగ్, ఫిషరీస్, కోఆపరేటివ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో జరిగిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఎంఒయులు చేసుకున్న వివిధ కంపెనీలతో సంప్రదింపులు జరిపి ఆ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి 18 వేల హెక్టార్లకుగాను ఇప్పటివరకు పదివేల హెక్టార్లు మాత్రమే ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను సాధించారని, మిగతా లక్ష్యాలను నెలాఖరు నాటికి పూర్తిచేయాలని మైక్రో ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పట్టు సాగు తగ్గకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పప్పుశనగ పంట కనీసం మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, సంబంధిత రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏడీ మార్కెటింగ్ సత్యనారాయణ చౌదరి, ఫిష్ రీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఒ అరుణ కుమారి, డిఎం ఏపీ మార్క్ ఫెడ్ పెన్నేశ్వరితో పాటు వివిధ వ్యవసాయ శాఖల అనుబంధ అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

లక్ష్యాల పురోగతిలో నిర్లక్ష్యం వద్దు

జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాల పురోగతిలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో అధికారులు వేగంగా పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిఎస్‌డబ్ల్యుఎస్, ఎంఎస్ఎంఈ సర్వే, తదితర అంశాలపై డిపిఒ, డిఎల్డివోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

విద్యార్థులు, యువతకు కూటమి మోసం

◆'యువత పోరు'లో వైసిపి నాయకుల ఆగ్రహం ◆అనంతలో జెడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ

ప్రజాశక్తి -అనంతపురం

ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటీ అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతను తీవ్రంగా మోసం చేసిందని వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి, యువత సమస్యల పరిష్కారం కోరుతూ వైసిపి ఆధ్వర్యంలో అనంతపురంలో 'యువత పోరు' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వైసిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ జరిగిన ఆందోళన కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు ప్రసంగించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఫీజులు చెల్లించేందుకు తల్లిదండ్రులు అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా వసతి దీవెన పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా కూటమి పాలన సాగుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ తదితర హామీలను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరించేందుకు యత్నిస్తోందన్నారు. ఇదే జరిగితే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నేతలు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన తదితర వాటికి గత ఏడాది బకాయిలతో పాటు చెల్లించాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజక వర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వై.వెంకట రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజ నేయులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి, వైసీపీ యుజవన విభాగం జోనల్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మేయర్ మహమ్మద్ వసీంతో పాటు వైసిపి శ్రేణులు పాల్గొన్నాయి.

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న వైసిపి శ్రేణులు

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నాయకులు

రిజర్వాయర్ పరిశీలన

ప్రజాశక్తి-యల్లనూరు

కడప, గండికోట సుజల స్రవంతి ప్రాజెక్టు కింద మండల పరిధిలోని గడ్డం వారిపల్లి గ్రామం వద్ద 0.3 టిఎంసిల పూర్తి నీటి మట్టంతో రిజర్వాయర్‌ను ఏర్పాటు చేశారు. రిజర్వాయర్ ఏర్పాటుతో చుట్టూ పరిసర రైతుల పొలాల్లో తేమ శాతంతో తగ్గడంతో రైతులు కడప కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రిజర్వాయర్ అనుకుని ఉన్న రైతులకు ఎంత మేరకు నష్టం వాటిల్లుతుందోనన్న అంశంపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో కడప స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగేంద్ర, అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవ నాయుడు, ఇరిగేషన్ అధికారులు బుధవారం పరిశీలించారు. రిజర్వాయర్‌కు పూర్తి నీటి మట్టం వచ్చే సరికి 86.16 ఎకరాలు నష్టం కలిగే అవకాశం ఉందని గుర్తించారు. ఈ పరిశీలన అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ కృష్ణారెడ్డి, జెఈ వేణు, తహశీల్దార్ రాజ పాల్గొన్నారు.

పకడ్బందీగా లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు

అనంతపురం : జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు నగరంలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి దేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్కానింగ్ సెంటర్స్‌లో ఎక్కడైనా డాక్టర్లు లింగ నిర్ధారణ చర్యలకు పాల్పడితే 08554-228234కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

రాయదుర్గం రూరల్ : ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు చేయడంలో అలసత్వం వహించిన బిఎన్.హళ్లి జూనియర్ లైన్‌మెన్ త్రినాథ్‌నాయక్, హార్టికల్చర్ అసిస్టెంట్ కార్తీక్‌లకు కళ్యాణదుర్గం డిఎల్‌డిఒ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. డిఎల్‌డిఒ బుధవారం ఎంపిడిఒ కొండన్నతో కలిసి బిఎన్ హళ్లి సచివాలయాన్ని సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న సర్వేలపై సమీక్ష చేశారు. పి-4 సర్వే, వర్కింగ్ ఫ్రం హోం, చిల్డ్రన్ వితౌట్ ఆధార్, నాన్ రెసిడెంట్ ఎపి, మిస్సింగ్ హౌస్ హోల్డ్స్ సర్వేలు ఎందుకు చేయడం లేదని త్రినాథ్‌నాయక్, కార్తీక్‌లను ప్రశ్నించారు. పదే పదే సూచనలు చేసినా సర్వేలు నిర్వహించకుండా పెండింగ్‌లో పెట్టడంతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే క్రమ శిక్షణ చర్యలకై కలెక్టర్‌కు సిఫారసు చేసినట్లు డిఎల్‌డిఒ తెలిపారు.

అన్ని రంగాల్లోనూ మహిళల రాణింపు : విసి

మాట్లాడుతున్న విసి సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని జెఎన్‌టియు ఉపకులపతి హెచ్.సుదర్శన రావు తెలియజేశారు. జెఎన్‌టియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టరేట్, ఇంజినీరింగ్ కళాశాల అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎన్టీఆర్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెఎన్‌టియు విసితో పాటు, ఎస్‌కెయు ఇన్‌ఛార్జి విసి బి.అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి హెచ్.సుదర్శనరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు సాగుతూ ప్రతిభ చాటుతున్నారని చెప్పారు. మహిళలు వారికి కేటాయించిన ఏ పనినైనా సక్రమంగా నిబద్ధతతో నిర్వహిస్తారని తెలిపారు. ఎస్‌కెయు ఇన్‌ఛార్జి విసి బి.అనిత మాట్లాడుతూ మహిళలు దేశాభివద్ధిలో పురుషులతో పాటు సమానంగా సహాయ పడుతున్నారని తెలిపారు. విద్య, మీడియా, కళలు, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటూ ఉండడం అభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థినులు నత్యం, ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చాటిన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రములో యూనివర్సిటీ ఉమెన్ ఎంపవర్ మెంట్‌సెల్ డైరెక్టర్ ఆచార్య విబి.చిత్ర, అజిత, యూనివర్సిటీ డైరెక్టర్లు జి. వైశాలి ఘోర్పాడే, పి.సుజాత, ఆర్.కిరణ్మయి, ఆర్.పద్మ సువర్ణ , వైస్ ప్రిన్సిపాల్ కె.మాధవి పాల్గొన్నారు.

తీరని దళితుల శ్మశానవాటిక సమస్య

స్పందించకుండా పాలకుల నిర్లక్ష్యం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

ఏళ్లు గడుస్తున్నా దళితుల శ్మశానవాటికల సమస్య తీరడం లేదని, దీనిపై పాలకులు ఏమాత్రం స్పందించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప విమర్శించారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రల్లో భాగంగా బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామంలో సిపిఎం బృందం బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిద్దరాంపురం గ్రామంలో దళితులకు నేటికీ చెక్ డ్యామే శ్మశానం అంటూ గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. చెక్ డ్యాం నీటితో నిండితే పూడ్చిన శవాలు బయటకు కన్పిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా నల్లప్ప మాట్లాడుతూ సిద్ధరాంపురం గ్రామానికి సంబంధించి రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామంలో ఎక్కడా దళితుల శ్మశాన వాటికకు స్థలం లేదన్నారు. దీంతో గ్రామ దళితులు చెక్‌డ్యాం వద్ద ఖననం చేస్తున్నారని చెప్పారు. ఇక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి కూడా లేదన్నారు. గ్రామంలో ఇతర కులస్తులకు కొల్లాపురమ్మ గుడి సమీపాన ఎకరా శ్మశానవాటిక స్థలం ఉందన్నారు. ఇక్కడ కూడా ఖననం కార్యక్రమాలకు సరైన వసతుల్లేవన్నారు. శ్మశాన స్థలాలు ఆక్రమణలో ఉన్నాయని చెప్పారు. శ్మశానవాటిక ఇబ్బందులపై అధికారులు, పాలకులు స్పందించి జీవో 1235 ప్రకారం గ్రామానికి రెండు ఎకరాల భూమిని శ్మశానాలకు కేటాయించాలని కోరారు. ప్రస్తుతమున్న శ్మశానాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

విద్యారంగ సమస్యలపై 15న ఎస్ఎఫ్ఐ దీక్షలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విజయవాడలో చేపట్టనున్న దీక్షలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, ఉపాధ్యక్షులు వంశీ, శివ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు పట్టణంలో దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, విద్యారంగం పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. 8 నెలలైనా ఉన్నత విద్యలో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయలేదన్నారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని రద్దు చేయడం, విద్యార్థుల సంఖ్య తగ్గడానికి, వెనుకబాటుతనానికి ప్రధాన కారణమైన కామన్ పీజీ సెట్‌ను తక్షణమే రద్దు చేయాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ, జీవో-107, 108లను వెంటనే రద్దు చేయాలన్నారు. అర్థాంతరంగా ఆగిన మెడికల్ కళాశాలలను పున:ప్రారంభించా లన్నారు. ఆయా సమస్యలలను వెంటనే పరిష్కరించాలని లేనిచో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ధనుష్, నవదీప్, విజయ్, చంటి, లోకేష్, గణేష్, అనిల్ పాల్గొన్నారు.



దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో డీఈ రవిప్రకాష్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ దాదాపు రెండేళ్లయినా మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు. వెంటనే వారికి ఉద్యోగం ఇవ్వాలని, పట్టణ విస్తరణకు అనుగుణంగా పారశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి మల్లేష్, కోశాధికారి రాము, ఇంజినీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు రుద్ర, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దివాకరరెడ్డి సూచించారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులకు దివాకరరెడ్డి విద్యాసామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒలు రాముడు, గురుప్రసాద్, నాయకులు వేల్పుల గంగరాజు, నాగేశ్వరరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ రమేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అండర్ డ్రెయినేజీ పనులు : దగ్గుపాటి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఈ బడ్జెట్‌లోనే అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ అనంతలో అండర్ డ్రెయినేజీకి సంబంధించి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ బడ్జెట్లోనే నిధులు కేటాయంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అడిగిన వాటిపై మంత్రి నారాయణ స్పందిస్తూ ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మహిళా సమస్యలపై రాజీలేని పోరాటం

ఐద్వా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నాయకులు

ఐద్వా జెండాను ఎగురవేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళా సమస్యలపై ఐద్వా రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఐద్వా 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని ఇందిరానగర్, గణేనాయక్‌నగర్, మల్లు స్వరాజ్యం కాలనీల్లో ఐద్వా జెండాలను జెండాను ఆవిష్కరించారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి.సావిత్రి, జిల్లా అధ్యక్షులు శ్యామలమ్మ మాట్లాడుతూ ఐద్వా ఆవిర్భావం నుంచి నేటి వరకు మహిళా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ ఐద్వా ఇదే ఒరవడి కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక, అశ్విని, నగర నాయకురాలు ఫిర్యాది, భాగ్యమ్మ, సునంద, రేణుక, సునీత, పార్వతి, నూర్జహాన్, శంషాద్, కుమారి, రాధా, ఎస్.నూరిబహాన్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : మహిళలు వంటింటికే పరిమితం కాకుండా హక్కుల సాధన కు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఐద్వా పట్టణ అధ్యక్షురాలు బి.జ్యోతి పిలుపు నిచ్చారు. పట్టణంలోని సిఐటియు కాలనీలో బుధవారం జ్యోతి ఆధ్వర్యం లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ఐద్వా జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. మహిళలకు భద్రత కరువైంద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిచో ఐద్వా ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకురాళ్లు షాకీరా, సుగుణ, సరస్వతి, అమృతాబాయి, జయమ్మ, లక్ష్మి, సుజాత, అక్కాయమ్మ, శివమ్మ, ఆదెమ్మ, మునేశ్వరి, మస్తానమ్మ, రాజేశ్వరి, కాలనీమహిళలు పాల్గొన్నారు.

గుత్తి : పట్టణంలోని దాసరికాలనీలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక ఐద్వా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు రేవతి, కవిత, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమాజాన్ని చైతన్యపరిచేవి కళలే : పురావస్తుశాఖ ఎడి

'శ్రీకళాపీఠం సంస్థ' లోగోను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి-అనంతపురం

సమాజాన్ని చైతన్యపరిచేవి కళలే అని పురావస్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజిత తెలిపారు. నగరంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మ్యూజియం ఆవరణలో బుధవారం 'శ్రీకళాపీఠం రిజిస్టర్డ్ సంస్థ' లోగోను ఆవిష్కరించారు. అలాగే ఉగాది పురస్కారాల సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజిత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాన్ని అనునిత్యం జాగృత పరిచేవి, చైతన్యపరిచే వివిధ కళారూపాలేనని సందేశమిచ్చారు. అనతరం శ్రీకళాపీఠం అధ్యక్షురాలు గొల్ల ఉమాదేవి ఆధ్వర్యంలో సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఉగాది కవి సమ్మేళణంలో కవులను ఘనంగా సత్కరించాలని తీర్మానించారు. ప్రతినెలా తప్పనిసరిగా సమాజాన్ని, ప్రజలను చైతన్యపరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. శ్రీకళాపీఠం బాధ్యతలను అప్పగిస్తూ 12 మంది డైరెక్టరలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్వశ్రీ శంకరరెడ్డి, కంబదూరి షేక్ నబిరసూల్, గంగాధర్, ముడార్, సుధీర్, మారుతీశర్మ, దేవరకొండ కౌసల్య, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కత్తి విజయకుమార్, లక్ష్మిశ్యామ్, పండిట్ రియాజుద్దీన్, తోట బాలన్న పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన

బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్-348లోని 50 ఎకరాల్లో 4 ఎకరాల భూమిని మోడల్ స్కూల్‌కు కేటాయించగా ఆ స్థలాన్ని బుధవారం కళ్యాణదుర్గం ఆర్డీవో వసం తకుమార్, తహశీల్దార్ మునివేలు, సర్వేయర్ రవితేజ పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడు తూ ఈ సర్వే నంబర్‌లో మోడల్ స్కూల్, చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి 50 ఎకరా లు కేటాయించి నట్లు తెలిపారు. గత డిసెంబర్‌లో ఈ ప్రాంతంలో పర్యటించిన సిఎం చంద్రబాబు స్థానికుల విజ్ఞప్తి మేరకు హామీలు ఇచ్చారన్నారు. ఈ క్రమంలో మోడల్ స్కూల్, చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు స్థలం గుర్తించామన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు

శింగనమల : స్థానిక సిహెచ్‌సిలో రోగులకు 24 గంటలూ మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వైద్యాధికారి రోహినాథ్ తెలిపారు. ఆయన బుధవారం హాస్పిటల్‌లో సిబ్బందితో సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హాస్పి టల్‌లో 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందు బాటులో ఆసుపత్రికి వచ్చిన ప్రతిరోగికీ మెరుగైన చికిత్స చేస్తామన్నారు. అంతకుముందు రోహినాథ్ కు సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైద్యులు రంగనాయకులు, చంద్రకళ పాల్గొన్నారు.

ఆసుపత్రి సలహా కమిటీ సమావేశం

రాయదుర్గం రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అభివృద్ధి కమిటీ సభ్యు లు సూచించారు. స్థానిక ఆసుపత్రిలో బుధవా రం సూపరింటెండెంట్ డాక్టర్ మెర్సీ జానసుధ ఆధ్వర్యం లో ఆసుపత్రి సలహా కమిటీ సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. సమావేశం లో సలహా కమిటీ సభ్యులు కళ్యాణ్ చక్రవర్తి, శ్రీనివాసులు, సురేష్, సంపత్‌కుమారి, ఏవో బాషా, సీనియర్ అసిస్టెంట్ అనిల్, సభ్యులు పాల్గొన్నారు.

గొంచిరెడ్డిపల్లిలో ధర్మతేజ పర్యటన

బ్రహ్మసముద్రం : మండలంలోని గొంచి రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం టిడిపి నాయకుడు దేవినేని ధర్మతేజ పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సరఫరా చేయాల న్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మండల టిడిపి నాయకులదే అన్నారు. అంతకు ముందు ఆయన టిడిపి నాయకుడు చిత్తయ్య కుమార్తె శృతి, హరికృష్ణల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపి రమేష్, సర్పంచి మల్లి, నాయకులు మంజుల వన్నూరు స్వామి, దొణతిమ్మ, లచ్చప్ప, వెంకటప్ప ఉన్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలి

ఉరవకొండ : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలకు తక్షణమే ఎఎన్ఎంలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని ఎపి మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఎఎన్ఎం పోస్టుల్లో గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీను నియమించాలని ఉత్తర్వులు ఇచ్చి 6 నెలలు గడుస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాలయాపన చేయడం సరికాదన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

గుత్తి : ఈ నెల 23వ తేదీ తిరుపతిలో నిర్వహిస్తున్న రాయలసీమ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని మాల మహా సంఘం జిల్లా నాయకులు బండల రామాంజనేయులు పిలుపుని చ్చారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బేల్దారి చంద్ర, మల్లి, బాల వీరాంజనేయులు, రంగా, ధర్మాపురం యువకులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

శింగనమల : మండలంలోని శోధనపల్లి గ్రామ ఎస్సీ కాలనీ వద్ద ప్రభుత్వ భూమిలో కొందరు గ్రామస్తులు అక్రమంగా దొడ్లు వేసుకుని తమ ఆధీనంలో ఉంచుకున్నారు. దీంతో బుధవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జెసిబితో దొడ్లను తొల గించారు. ఈ భూమిని పేదల ఇళ్ల కోసం కేటా యించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు.

చెన్నకేశవ స్వామి ఉత్సవాలు

గుత్తి : మండలంలోని చెర్లోపల్లి గ్రామ శివారులో వెలసిన చెన్నకేశవస్వామి ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ముందుగా స్వామికి పల్లకి సేవ నిర్వహించారు. ఈ నెల 14వ తేదీ వరకూ ఉత్సవాలు జరుగుతాయని సర్పంచి అప్ప వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు హాజరై ఉత్సవాలు విజయవంతం చేయాలని వారు కోరారు.

ఎస్ఆర్ఐటిలో నూతన కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-శింగనమల

బుక్కరాయసముద్రం మండలంలోని రోటరీపురం గ్రామం వద్ద ఉన్న శ్రీనివాస రామాను జన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్ఆర్ఐటి) ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం పిసిబి డిజైన్స్‌పై నైపుణ్య ఆధారిత కోర్సును ప్రారంభించారు. ఈ కోర్సు ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకూ నిర్వహిస్తారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో కీలకమైన నైపుణ్యమైన పిసిబి(ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు) డిజైన్ చేయడం, ప్రొటోటైప్ చేయడంపై విద్యార్థులకు ప్రాథమిక జ్ఞానాన్ని అందించడమే ఈ కార్యక్రమం ప్రథమ ఉద్దేశమన్నారు. రీసోర్స్ పర్సన్స్‌గా ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టెక్నికల్ స్కిల్ ట్రైనర్ ఉమామహేశ్వరరావు వ్యవహరించారు. ప్రారంభో త్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ, ఈసీఈ హెడ్ ఆఫ్ డి డిపార్ట్మెంట్ డా. ఎం.ఎల్. రవి చంద్ర, కోర్స్ కోఆర్డినేటర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి.రషీద్, 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సమస్యలు పరిష్కరించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న వృకాసం నాయకులు

ప్రజాశక్తి-శింగనమల

ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు కూలీలకు పనులు కల్పించి బకాయి బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ అడిగిన కూలీలందరికీ పనులు కల్పించి వలసలను ఆపాలని కోరారు. పెండింగ్ బిల్లులు కూలీల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఉపాధి మేట్లకు పారితోషకం ఇవ్వాలన్నారు. వలస కార్మికులకు ఉచిత బియ్యం, గ్యాస్ బండ రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. కూలీలు పని ప్రదేశంలో వడదెబ్బకు గురై చనిపోతే వారి కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. వంద రోజుల పని పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా మరొక వంద రోజులు పని కల్పించాలని కోరారు.

శ్రీఆది జగద్గురు రేణుకాచార్యుల జయంతి

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపం లో బుధవారం శ్రీరేణుకాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గవిమఠం సంస్థాన ఉత్తరాధికారి శ్రీకరిబసవ రాజేంద్రస్వామి హాజరై మాట్లాడారు. వీరశైవ ధర్మ సంస్థాపన చేసిన మొట్టమొదటి వారు రేణుకాచార్య లస్వాములు అని తెలిపారు. ప్రతి వీరశైవుడు వీరశైవ ధర్మం గురించి పూర్తిగా తెలుసుకొని, ఆచరించి భావితరాలకు తెలపాల న్నారు. వీరశైవ మతంలోని ఉప కులాలు సంఘటితమై వీరశైవ ధర్మ సంక్షేమా నికి కృషి చేయాలన్నారు. భక్తులకు ద్వైత, అద్వైత ఆధ్యాత్మిక విషయాలను తెలిపారు. కార్యక్రమంలో రాకెట్ల వీరేష్‌స్వామి, అమిద్యాల యోగిస్వామి, మఠం కిరణ్‌స్వామి, మఠం రామలింగస్వామి, పాటిల్ నాగన్న గౌడ్, దేశాయ్ గంగాధర్, చంద్రిక మల్లికా ర్జున, ఆర్డీటీ మల్లికార్జున, పాటిల్ నిరంజన్‌గౌడ్, దేశాయ్ వీరేష్, బొజ్జప్ప, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీలక్ష్మీఅశ్వర్థనారాయణస్వామి ఆలయ వార్షికోత్సం

తాడిపత్రి : పట్టణంలోని పోరాటకాలనీ 1వ రోడ్డులో వెలసిన శ్రీలక్ష్మీఅశ్వర్థనారాయణస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీఅశ్వర్థ నారాయణ కట్ట పునరుద్ధరణ సేవా సమితి నిర్వాహకులు ఆర్.శివయ్య, విశ్వనాథ్ తెలిపారు. వారు మాట్లాడుతూ దాతల సహకారంతో గతేడాది మార్చి 13వ తేదీ శ్రీలక్ష్మీఅశ్వర్థనారాయణస్వామి, నాగదేవతలు, వినాయ కుడి విగ్రహాలను ప్రతిష్టాపన చేశామన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం పూజలు, మధ్యాహ్నం 12 గంటల నుంచి సామూహిక భోజన కార్యక్రమాలు ఉంటాయని పుర ప్రజలు పాల్గొని విజయవంతం చేయలని కోరారున.

బి.పప్పూరు ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ పరిశీలన

నార్పల : మండలంలోని బి.పప్పూరు గ్రామ ఎస్సీ కాలనీలో కొన్ని రోజులుగా మురుగునీరు రోడ్లపైకి వస్తుందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఎంపిడిఒ గంగావతి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో బుధవారం ఈఓఆర్‌డి శైలజరాణి, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి పప్పూరు ఎస్సీ కాలనీలో పర్యటించి సమస్యాత్మ కంగా ఉన్న డ్రెయినేజీ కాలువను పరిశీలిం చారు. డ్రెయినేజీ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కాలనీవాసులకు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఈఓఆర్‌డి శైలజరాణి

జైకిసాన్, 'నిస్వార్థ' సేవలకు ఎస్పీ అభినందనలు

ప్రజాశక్తి-ఉరవకొండ

జై కిసాన్, నిస్వార్థ ఫౌండేషన్ సేవలను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు. అనంతపురం నగరంలోని ఎస్పీ ఆఫీస్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఎన్జీవోల సమ్మేళనం నిర్వహించారు. అందులో జిల్లాలో వివిధ రంగాల్లో స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు చేస్తున్న సామాజిక, పర్యావరణ చైతన్య కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థ ఫౌండేషన్, జైకిసాన్ ఫౌండేషన్ చేపట్టిన కార్యక్రమా లు స్ఫూర్తిదాయకమన్నారు. అందరినీ ఒకే వేదిక పైకి తీసుకొచ్చిన డిస్కవరీ అనంతపురం అధినేత అనిల్ కుమార్‌ను ఎస్పీ అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాగమల్లి ఓబులేష్, రజినికుమారి, ముక్తం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జైకిసాన్, నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తున్న ఎస్పీ

ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం

వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడులో పాల్గొన్న అనంత, శైలజనాథ్

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

నగరంలోని రెండో రోడ్డులో ఉన్న వైసిపి జిల్లా కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అనంతతో పాటు జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, మాజీ మంత్రి సాకే శైలజనాథ్, ముఖ్య నాయకులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. జడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జగన్ ప్రజల కష్టాలు చూసి, బాధలు విని 'నేను విన్నాను.. నేను ఉన్నాను' అని ప్రజలకు భరోసా కల్పిస్తూ, ప్రజలకు అండగా వైసిపిని స్థాపించారన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని 14 ఏళ్లుగా ప్రజల పక్షాన పని చేస్తుంద న్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు, సీనియర్ నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రాప్తాడు : రాప్తాడులో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ ఆశయాల సాధన కోసం పురుడు పోసుకున్న పార్టీ వైసిపి అన్నారు. అనంతరం 'యువత పోరు'లో పాల్గొనేందుకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసిపి శ్రేణులు తరలివెళ్లారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని వేపులపర్తి గ్రామంలో వైసిపి నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు లోకేష్, ఎంపిటిసి బుశప్ప, తలారి సంజీవ, శరణప్ప, తిప్పారెడ్డి, పూజారి దేవేంద్ర, సిద్దేష్, మహాలింగప్ప, వెంకటేశు లు, రంగస్వామి పాల్గొన్నారు.

గూగూడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని వినతి

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతి ఇస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-నార్పల

శింగనమల నియోజకవర్గంలోని గూగూ డు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, శ్రీరుష్యశృంగ మునీశ్వరాలయం, దేవరకొండ కొండమీదరాయుడి ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి విన్నవించారు. గూగూ డులో ఏటా కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాలు అంగరం గ వైభవంగా జరుగుతాయని, పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారన్నారు. వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు కల్పించాల న్నారు. గూగూడును పర్యాటక పుణ్యక్షేత్రంగా గుర్తించ డంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. పురాతన చరిత్ర కలిగి కొండలో ఉన్న శ్రీరుష్యశృంగ మునీశ్వర ఆలయానికి రోడ్డు సౌకర్యం కల్పించి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలన్నారు. దేవరకొండ కొండమీదరాయుడి ఆలయం వెలసిన కొండపై అఖండ జ్యోతి వెలిగించారని, గిరి ప్రదక్షిణ కోసం సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. వైసిపి హయాంలో ఆలయ భూముల్లో ఏర్పాటైన ఆక్రమణలను తొలగించాలని కోరారు.

వైసిపి హయాంలో కబ్జాలు, అక్రమాలు ప్రస్తావన

పుట్లూరు : శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి హయాంలో ఆ పార్టీ నాయకులు పాల్ప డిన భూకబ్జాలు, అక్రమాలు, దౌర్జన్యాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అసెంబ్లీ సమావేశా ల్లో ప్రస్తావించారు. ఆ పార్టీ నాయకులు పేదల భూముల ను దౌర్జన్యంగా లాక్కున్నారన్నారు. రైతులకు తెలియ కుండా అక్రమంగా పాసుపుస్తకాలు చేయించుకు న్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలో భూకబ్జాలు, ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఫీజు బకాయిల నేరం జగన్‌దే..!

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి నాయకులు చేస్తుంది యువత పోరు కాదని, విద్యార్థులపై దండయాత్ర అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి నిరంకుశ పాలన సాగించి రూ. 4,720 కోట్ల ఫీజులు బకాయి పెట్టడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులపై కక్షతో ఫీజురీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేశారని, వారికి ఫీజురీయింబర్స్‌మెంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. జీవో-77 తీసుకొచ్చింది జగన్ రెడ్డి కాదా, ఇప్పుడు అదే జీవోను రద్దు చేయాలనడం దారుణం కాదా అన్నారు. వైసిపి నాయకులకు నిజంగా విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే సైకో జగన్ ప్యాలెస్ ముందు 'యువతపోరు' ఆందోళన చేయాలని హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వం అత్యంత చిత్తశు ద్ధితో పనిచేస్తోందన్నారు. సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ త్వరలోనే విడతల వారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మంజూరు చేస్తారన్నారు. అలాగే లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళన చేస్తున్నారని, దేశ విద్యా వ్యవస్థలోనే ఓ దిక్సూచిగా నిలుస్తారన్నారు.

నోరూరించే 'ఎంపైర్' హలీం

అధినేత సయ్యద్ మహమ్మద్ షబ్బీర్

ఎంపైర్ ఫ్యామిలీ రెస్టారెంట్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగర ప్రజలకు దశాబ్దానికి పైగా రుచికరమైన హలీం అందిస్తున్నామని ఎంపైర్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత సయ్యద్ మహమ్మద్ షబ్బీర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నిష్ణాతులైన మాస్టర్లచే హలీం తయారు చేయిస్తున్నామన్నారు. దాదాపు 8 గంటల పాటు ప్రాసెసింగ్ చేసి హలీంను అద్భుతంగా రుచికరంగా తయారు చేయడంలో తమ మాస్టర్ ఎంతో నైపుణ్యం కలిగి ఉన్నారన్నారు. ప్రజల ఆదరణతో దశాబ్దానికి పైగా హలీంను రుచిగా, నాణ్యతగా అందిస్తున్నామని, ముస్లింలతో పాటు హిందువులు, క్రిస్టియన్లు కూడా కొనుగోలు చేస్తారని తెలిపారు. కస్టమర్ల సౌకర్యార్థం చికెన్, మటన్ ఫుల్ హలీంతో పాటుగా ఫ్యామిలీ ప్యాక్, జంబో ప్యాక్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. జొమాటో, స్విగ్గీ వంటి ఆన్‌లైన్ సర్వీస్ కూడా అందుబాటులో ఉందన్నారు. అనంతపురం ప్రజలు ఎంపైర్ ఫ్యామిలీ రెస్టారెంట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సయ్యద్ మహమ్మద్ షబ్బీర్

శుద్ధనీటి యంత్రం వితరణ

అనంతపురం : నగరంలోని రాస్ దివ్యాంగుల పాఠశాలకు బుధవారం ఎన్‌కెసి సేవా సమితి ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైర్ అందజేశారు. కార్యక్రమానికి కవి, రచయిత, అధ్యాపకులు గుంటి మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి పరదేశినాయుడు, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు కెపి.రాజు ముఖ్యఅతిథులుగా హాజరై వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవాభావం అలవరుచుకోవాలని సూచించారు. రాస్ పాఠశాల ప్రతినిధులు, ఎన్‌కెసి సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎన్.కమలనాథ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉమర్ అలీషా సాహితీ సమితి జిల్లా అధ్యక్షులు రియాజుద్దీన్, సభ్యులు శ్రీకాంత్, సాకే సుధాకర్, శంకర్‌రెడ్డి, పవన్, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఉపాధి హామీపై గ్రామసభ

పుట్లూరు : మండలంలోని కందిగోపుల గ్రామంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకూ ఉపాధి హామీ పనులు చేపట్టారు. అందులో భాగంగా కందిగోపుల పంచాయతీలో నిర్వహించిన రూ. 64,51,520కు సంబంధించి బుధవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఒ చెన్నకేశవులు, నాగేంద్ర, సర్పంచి శివరామయ్య, పంచాయతీ కార్యదర్శి వసుంధర, ఎస్ఆర్‌పి లక్ష్మీనారాయణ, డిఆర్‌పి లోకేష్, ఈసీ విజయనాగేంద్ర, టిఎ వెంగల్‌రెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలి

గుత్తి : పట్టణంలోని వక్కలకుంట సమీపంలో ఉన్న హిందూ శ్మశానవాటికను పరిరక్షించాలని కోరుతూ బుధవారం పట్టణ వాసులు మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియాకు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ శ్మశానవాటికలో ముళ్లపొదలు తొలగించాలని, నీరు, సీసీ రోడ్డు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సునీల్‌కుమార్, గంగాధర్‌కుమార్, రాజేష్, జి.నారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

570కి పైగా మార్కులు సాధిస్తే నజరానా

ప్రజాశక్తి-బెళుగుప్ప

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లోల విద్యార్థులు 570కి పైగా మార్కులు సాధిస్తే బెంగళూ రు నుంచి హైదరాబాద్‌కు విమాన ప్రయాణం, రూ. 5వేల చొప్పున బహుమానం అందజేస్తామని ఎంఇఒ పి.మల్లారెడ్డి, ఎంపిపి పెద్దన్న, ఎస్ఐ శివ తెలిపారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం వార్షికో త్సవం, సరస్వతి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంఇఒ, ఎంపిపి, ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి నడవడికతో ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే విద్యార్థులు మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్ రుద్రయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ, ఎంపిపి, ఎస్ఐ

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

పుట్లూరు : మండలంలోని నారాయణ పల్లి గ్రామానికి చెందిన పర్వతాలు ఫిర్యాదు మేరకు మడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటనారపరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పర్వతాలు మేకలు విక్రయించిన డబ్బులు అడగ్గా వెంకటనారపరెడ్డి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మడ్డిపల్లి వెళ్లి వెంకటనారపరెడ్డిని విచారించారు. పర్వతాలు ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. డీఎస్పీ వెంట సిఐ సత్యబాబు, ఎస్ఐ వెంకటనరసింహ ఉన్నారు.

వెన్నపూసపల్లెలో..

యల్లనూరు : మండలంలోని వెన్నపూస పల్లి గ్రామంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు బుధవారం విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి, పార్థసారథిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి మధ్య భూ సమస్యలు నెలకొన్నాయి. దీంతో భాగ్యలక్ష్మి పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు ప్రసాద్‌రెడ్డి, పార్థసారథిరెడ్డిలపై కేసు నమోదు చేసి ఇరు వర్గాలతో విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

డ్రోన్ సాంకేతికతను వినియోగించుకోవాలి

రాయదుర్గం రూరల్ : నేరాల నియం త్రణ, శాంతిభద్రతల పర్యవేక్షణలో డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలని రాయదుర్గం అర్బన్ సిఐ జయనాయక్ సూచించారు. పట్టణం లోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం సాయం త్రం డ్రోన్ సాంకేతికత వినియోగంపై పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి (మొబైల్ కోర్టు) కోర్టులో, అనంతపురం
O.S. No:1634/2023

Between:
కె.అనిల్ కుమార్ ...వాది
మరియు
ఎస్.క్రిష్ణప్రసాద్ ...ప్రతివాది

ప్రతివాదికి నోటీసు

ఎస్.క్రిష్ణప్రసాద్, తండ్రి ఎస్.వి.రమణ, నివాసం:డి.నెం.4-3-15, జనశక్తి నగర్, అనంతపురం, ప్రస్తుత నివాసం: ఇంటి నెం.6-4-141-బి, హెచ్.నెం.13107517, మారుతి నగర్, అనంతపురం పట్టణం.

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమేమనగా, పై వాది మీపై తన బాకీ వసూలు నిమిత్తం పై కేసును దాఖలు చేసినారు.మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ చేరనందున, పై కేసును 28/03/2025వ తేదికి వాయిదా వేసినారు.కావున మీరు సదరు తేదినాడు ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనంతట పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలిజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా :28/03/2025

శ్రీ జి.రామమూర్తి,
వాదిపరం న్యాయవాది, అనంతపురం

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, అనంతపురం
O.S. No:900/2021

Between:
కమ్మర జయశ్రీ మరియు ఇంకొకరు ...వాదులు
మరియు
సూగూరు మాధవి మరియు ఇతరులు ...ప్రతివాదులు

D1:సూగూరు మాధవి W/o సి.కిరణ్ కుమార్, D.No.4-1417-B, వీరబ్రహ్మం గుడి దగ్గర, గణేష్ నగర్, పాంపపేట, అనంతపురం,

పై దావాలోని మొదటి ప్రతివాది కోర్టులో మీ హాజరు నిమిత్తము 26-03-2025వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

K.L.N.Prasad,
Advocate, Ananthapuramu.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
I.P.No.62/2022

Between:
Katla Sreenivasulu, and another ...Petitioners
And
B.Rajagopal and Others ...Respondants

Notice to the Respondents No:6,18,22,26,28, 29, 30,33, 35, 36, 37 & 49

R6: Rajya Lakshmi, D/No:1-3-605, 4th Road, Near SVNR Towers, Anantapur.
R18: Smt. V.Venkatamma, D.No.1-1-2034, 4th Road, Near Raja Tea Stall, Ananthapuramu.
R22:D. Mareppa, Beldar, D.No.1-1-815, 4th Road, Ananthapuramu.
R26:C.Rama Subbulu, D.No.1-1-815, 4th Road, Ananthapuramu.
R28: S.Adilakshmi, D.No.1-302, 4th Road, Near SVNR Towers, Ananthapuramu
R29: S.Geetha Lakshmi, Geetha Tailors, D.No.1-54, 4th Road, Ananthapuramu.
R30: Sumalatha, D.No.1-3-82, Rangaswamy Nagar, Ananthappuramu.
R33: Gousiya, D.No.1-38-2, Rangaswamy Nagar, Ananthapuramu City.
R35: M.Narayana Swamy, D.No.2-565, 4th Rod, Near Janata Store, Ananthapuramu.
R36: Gowramma, D.No.5-422, 5th Road, Ananthapuramu.
R37: Guru Murthy, C/o Tailor Shakarappa, D.No.1-3-601, Near SVNR Towers, 4th Road, Ananthapuramu.
R49: Chandrakala, D.No.1-3-601, 4th Road, Ananthapuramu.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్స్ అయిన మీ హాజరు నిమిత్తము 25-03-2025వ తేది ఉదయం 10:30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

K.J.Ramesh B.Malla Reddy,
Advocates, Ananthapuramu.
Cell:9985170697.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: PUTTAPARTHY
O.S. No:69/2021

Between:
A.Sainath Reddy ...Plaintiff
And
K.Santhosh Kumar ...Defendant

Notice to Defendant

To,
K.Santhosh Kumar S/o K.Soma Sundaram, D.No:12-4-74, Vidhyuth Nagar, Ananthapur.

ఇందుమూలకముగా నీకు తెలియచేయడం ఏమనగా పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా మొత్తము రాబట్టు కొనుటకు గాను పై కోర్టులో నీ మీద దావా వేసినాడు. సదరి విషయములై నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల నీవు 19/03/2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో ఖుద్దున గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై నీ వాదనను కోర్టు వారికి తెలుపుకొనవలెను.లేని యెడల నీ పరోక్షమందు పై దావాను తీర్మానము చేయుదురని యిందు మూలకముగా నీకు తెలియజేయడమైనది.

(By Order of the Court)

శ్రీ జి.మదనమోహన్ రెడ్డి,
వాదిపరం అడ్వకేట్, పెనుకొండ.